dctelugu.com

# డిస్ట్రిక్ కాలమ్

జిల్లాల వార్తావాహిని

e-PAPER

కరీంనగర్ | 18 ఆదివారం, అక్టోబర్ 2026







# తాగునీటికే ప్రథమ ప్రాధాన్యత..

# యాసంగిలో వరి సాగు చేయవద్దు:

**ఉమ్మడి కరీంనగర్ ప్రత్యేక అధికారి**



**కరీంనగర్ డీసీ**

సూపర్ ఎల్‌నినో ప్రభావం తీవ్రతరం అవుతున్న నేపథ్యంలో రాబోయే కాలంలో తాగునీరు, విద్యుత్ మరియు సాగునీటి అవసరాల కోసం ముందస్తు కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేయాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రత్యేక అధికారి బెన్హా హుర్ మహేష్ దత్ ఎక్కా అధికారులను ఆదేశించారు. కరీంనగర్ సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు గరీమ అగర్వాల్, బి. సత్య ప్రసాద్, కోయ శ్రీహర్ష, చిత్ర మిశ్రాలతో పాటు వివిధ శాఖల అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు.

### సమావేశంలోని ప్రధాన ముఖ్యాంశాలు:

తాగునీటి రక్షణకు మొదటి ప్రాధాన్యత: గోదావరి, కృష్ణా నదుల్లో నీటి నిల్వలు తక్కువగా ఉన్నందున, అందుబాటులో ఉన్న జలాలను ప్రధానంగా తాగునీటి అవసరాలకే కేటాయించాలని స్పష్టం చేశారు. వచ్చే వర్షాకాలం వరకు ప్రజలకు తాగునీటి కొరత తలెత్తకుండా కాలువ ద్వారా వచ్చే నీరు చివరి ఆయకట్టు వరకు చేరేలా పర్యవేక్షించాలని ఆదేశించారు.

### యాసంగిలో వరి సాగుకు స్వస్తి:

నీటి లభ్యత లోపించినందున యాసంగి సీజన్‌లో రైతులు వరి సాగుకు దూరంగా ఉండేలా గ్రామస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.

### ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లింపు:

తక్కువ నీటితో, తక్కువ వ్యవధిలో పండే మొక్కజొన్న, పప్పుధాన్యాలు, నూనెగింజలు, కూరగాయల వంటి ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించాలని తెలిపారు. ఈ పంటలకు కనీస మద్దతు ధర (MSP) లభించేలా మార్కెటింగ్ శాఖ తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

### భూగర్భ జలాల పెంపునకు ఉపాధి హామీ:

ఉపాధి హామీ పథకం కింద ఫామ్ పాండ్లు, మ్యాజిక్ ఇంకుడు గుంతలు, బోరు రీఛార్జ్ గుంతలు, రూఫ్‌టాప్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలను పెద్దఎత్తున చేపట్టి నీటి సంరక్షణను పెంపొందించాలని సూచించారు.

### విద్యుత్ రంగంలో అప్రమత్తత:

వేసవిలో విద్యుత్ డిమాండ్ మరింత పెరిగే అవకాశం ఉన్నందున, సబ్‌స్టేషన్లపై భారం పడకుండా ట్రాన్స్‌కో పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. బోరుబావులపై అధికంగా ఆధారపడితే విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

### అమృత్ పనుల వేగవంతం:

మున్సిపాలిటీల్లో వేసవి తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని అమృత్ పథకం కింద చేపట్టిన పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

### పెద్దపల్లి జిల్లా పరిస్థితిపై కలెక్టర్ వివరణ:

పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమావేశంలో మాట్లాడుతూ.. జిల్లాలో సాధారణం కంటే 5 శాతం తక్కువగా (863 మి.మీ.) వర్షపాతం నమోదైనప్పటికీ, ప్రస్తుత ఖరీఫ్ పంటలు సాధారణంగానే ఉన్నాయని తెలిపారు. శ్రీపాద ఎల్లంపల్లి జలాశయంలో తగిన నీటి నిల్వలు ఉన్నాయని, వ్యవసాయానికి నిరంతరంగా త్రీ-ఫేజ్ విద్యుత్ సరఫరా అందుతోందని వివరించారు. యాసంగిలో నీటి వనరులు సరిపోని ప్రాంతాల్లో వరి సాగును తగ్గించి, ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను మళ్లించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

## సబ్‌స్టేషన్ నిర్మాణానికి భూమి కేటాయింపు..




**రామడుగు డీసీ**

వెలిచాల గ్రామపంచాయతీ పరిధిలో నిర్మించే 33/11కెవి సబ్ స్టేషన్ నిర్మాణం భూమిని కేటాయించేందుకు పాలక వర్గం తీర్మానం చేసింది. ఈ మేరకు వెలిచాల సర్పంచ్ వీర్ల నర్సింగారావు రామడుగు తహశీల్దార్‌కు తీర్మానం కాపీని అందజేశారు. మిషన్ భగీరథ పంపింగ్ స్టేషన్ పక్కనున్న ఎకరం భూమి కేటాయించినట్టు సర్పంచ్ నర్సింగారావు చెప్పారు.

dctelugu.com
# డిస్ట్రిక్ కాలమ్
జిల్లాల వార్తావాహిని
e-PAPER

కరీంనగర్ | 18 ఆదివారం, అక్టోబర్ 2026




# పెండింగ్ సమస్యలకు పరిష్కరించాలి

**నూతన డీఈవో కు ఎస్టీయూటీఎస్ కరీంనగర్ జిల్లా శాఖ విజ్ఞప్తి.**

## కరీంనగర్ డీసీ

కరీంనగర్ జిల్లా నూతన జిల్లా విద్యాధికారి విజయ సాగర్‌ను ఎస్టీయూటీఎస్ కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వ ర్యంలో శనివారం కలిసి వారిని జిల్లాకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ.. కార్యాలయం లో నెలకొన్న పలు సమస్యలు పెండింగ్ లో ఉన్నాయన్నారు. ముఖ్యం గా జనాభా గణన విధులలో పాల్గొన్న ఉపాధ్యాయులకు అర్జిత సెలవులు నిలువలో డీ.డీ.ఓ లకు మ్యాచింగ్ ఉత్తర్వులు ఇవ్వాలన్నారు. మెడికల్ బిల్స్, రిటైర్ మెంట్ అయిన వారి బిల్లులు, అర్జిత సెలవుల మం జూరు ఉతర్వులు, జి ఎ ఎస్ ప్రొసీడింగ్స్, వర్క్ అడ్జెస్టెంట్ సమస్యలు, గత పదో తరగతి వార్షిక పరీక్షల విధులలో రెండవ శనివారం పాల్గొన్న ఉపాధ్యాయులకు సి.సి.యల్ మంజూరు ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. ఇతర పెండింగ్ సమస్యలను సత్వరం పరిష్కారం చూపాలని జిల్లా అధ్యక్షులు పిన్నింటి తిరుపతి రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కోట



శ్యామ్ కుమారులు కోరారు. అనంతరం నూతన డీఈవో కు సన్మానం చేశారు. ఈ కార్యక్ర మం లో రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి సాన కిషన్, రాష్ట్ర బాధ్యులు దాసరి శ్రీధర్, జిల్లా ఉపాధ్య క్షుడు దాసరి సుభాష్, జిల్లా నాయకులు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# 2027 గోదావరి పుష్కరాల పనుల్లో వేగం పెంచాలి: జగిత్యాల కలెక్టర్ బి. సత్యప్రసాద్

**జగిత్యాల / వెల్గటూర్:**

రాబోయే 2027 గోదావరి పుష్కరాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఇప్పటినుంచే ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు చేపట్టాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. శు క్రవారం రోజున వెల్గటూర్ మండల పరిధిలోని ప్రాచీన పుణ్యక్షేత్రం కోటిలింగాలలో జరుగుతున్న ఆలయ నిర్మాణ పనులతో పాటు పుష్కర ఘాట్లు, ఇతర అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో ఆయన పరిశీలించారు.

**ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..**

2027లో రానున్న మహా పుష్కరాలకు వివిధ ప్రాంతాల నుంచి లక్షలాది మంది భక్తులు కోటిలింగాల



క్షేత్రానికి తరలివచ్చే అవకాశం ఉందన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, రవాణా, పారిశుధ్యం, పార్కింగ్ వంటి అన్ని మౌలిక వసతుల కల్పనకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని స్పష్టం చేశారు.

**నాణ్యతతో కూడిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలి**

క్షేత్రస్థాయిలో సాగుతున్న ఆలయ పునర్నిర్మాణ పనుల పురోగతిపై సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్న కలెక్టర్, పనుల్లో నాణ్యతా ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని తేల్చిచెప్పారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ, పుష్కరాల ప్రారంభానికి ముందే పనులన్నింటినీ పూర్తి చేయాలని నిర్దేశించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, టెంపుల్ ఈఈ రాజేష్, స్థానిక తహసీల్దార్ మరియు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.